


సూర్య 18వ వసంతంలోకి

www.suryaa.com

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

సోమవారం 03, ఫిబ్రవరి 2025 పేజీలు - 8


# ఆయుర్వేదిక్ ఆసుపత్రిని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : ఆయుర్వేదిక్ ఆసుపత్రి, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య. యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రైల్వే స్టేషన్ ఎదురుగా డాక్టర్ ఖాన్ ఆయుష్మాన్ ఆయుర్వేదిక్ ఆస్పత్రిని, అలాగే అనంతరం ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిషన్ డెమోస్టిక్ ప్రొటెక్షన్ ఆర్గనైజేషన్ కార్యాలయాన్ని లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.

# ఆలయంలో విశేష పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతో యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. ఆలయంలో మొక్కు కళ్యాణములో అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు ఒక గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం, కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. ఆదివారం వివిధ విభాగాల నుండి. 45,73,274 ఆదాయం సమకూరిందని ఆలయ అధికారులు తెలిపారు.

# ఘనంగా పెద్దగట్టు లింగమంతుల దిష్టిపూజ

## కేసారం నుండి పాదయాత్రగా దేవరపెట్టెను గట్టుకు తీసుకవచ్చిన భక్తులు

## బలి చల్లే సమయంలో అందుకోవడానికి ఎగబడ్డ యాదవులు

## స్వల్ప ఘర్షణలు.. ముగిసిన జాతర తొలి ఘట్టం..

## భారీగా భక్తుల రాక.. పోలీసుల భారీబందోబస్తు..

చివ్వెంల, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో రెండవ అతిపెద్ద జాతర, ప్రతి రెండేండ్లకోసారి జరిగే దురాజ్‌పల్లి పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతర దిష్టిపూజ మహోత్సవంతో ప్రారంభమైంది. ఆదివారం అర్ధరాత్రి యాదవ భక్తులు ఘనంగా నిర్వహించారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం ఏ పాలెం నుండి సూర్యాపేట జిల్లా కేసారం గ్రామానికి శనివారం చేరుకున్న అదనపు చౌనమ్మ దేవర పెట్టకు రాత్రంతా ప్రత్యేక పూజలు చేసి అనంతరం భారీగా యాదవులు కేసారం నుండి దురాజ్‌పల్లి పెద్దగట్టు శ్రీలింగమంతుల స్వామి ఆలయంలోకి తీసుకొచ్చారు. ఓ లింగ ఓలింగా అంటూ నామస్మరణంతో కటారి విన్యాసాలతో గజ్జల లాగులు ధరించి దేవుడి ఉగ్రహాలు ఊగుకుంటూ దేవరపెట్టెను మోసుకుంటూ వచ్చారు. గుట్టపైకి దేవరపెట్టె చేరుకున్న తర్వాత యాదవ సాంప్రదాయం స్వామి వారికి బోనాలు సమర్పించారు. గర్భగుడి ముందు చంద్రపటం వేసి స్వామి వారి కథలు భక్తులకు తెలియజేశారు. తరువాత తల్లి పిల్ల గొర్రెలను స్వామి వారికి బలిచ్చారు. అనంతరం బలి చల్లే సమయంలో బలిని ముట్టుకోవడానికి యాదవ భక్తులు పెద్ద ఎత్తున ఒకేసారి ఎగబడ్డారు. దీంతో భక్తుల మధ్యతో పులాట జరిగింది. కాగా అక్కడక్కడ స్వల్ప ఘర్షణలు తలెత్తాయి. పోలీసులు వెంటనే రంగంలోకి దిగి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట బందో బస్తు ఏర్పాటు చేశారు. అనంతరం బలిచ్చిన గొర్రెలను వండి భక్తులకు భోజనంగా పెట్టారు. ఆలయ ప్రాంగణంలో యాదవ భక్తుల బేరీల చప్పుడ్లు చేస్తూ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తుండడంతో ఆలయ ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. ఈ దిష్టి పూజ కార్యక్రమానికి యాదవ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





### డిఎస్పీ ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు...

లింగమంతుల స్వామి దిష్టి పూజ సందర్భంగా డిఎస్పీ జి రవి ఆధ్వర్యంలో ఇద్దరు సిఐలు, 11 మంది ఏఎస్సైలు, ఎస్సైలు, హెడ్‌కానిస్టేబుల్స్, పోలీసులు 60, మహిళా సిబ్బంది 10, హెచ్‌జిఎస్ 19, స్పెషల్ పార్టీలు 4, మొత్తం 150 మందితో భారీ బందోబస్తు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

## టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి





**నల్గొండ జిల్లా బ్యూరో**

జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏళ్ల తరబడి జర్నలిస్టులు హెల్త్ కార్డులు లేక అనారోగ్యాలకు గురవుతున్నారని, అదేవిధంగా ఇండ్లు ఇండ్ల స్థలాలు లేక అనేక

మిగతా 2లో

## జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా మాదరి యాదగిరి



జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మాదరి యాదగిరి



కలిమెళ్ళ నాగయ్య, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా జనరల్ సెక్రెటరీ



ఏళ్ల బయన్న ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు



కె.రామ్ రెడ్డి జిల్లా ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు

**నల్గొండ జిల్లా బ్యూరో**

నల్గొండ జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా మాదరి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం టీయూడబ్ల్యూజే (ఐజేయు) నల్గొండ జిల్లా కార్యవర్గ సమావేశం మిర్యాలగూడ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగింది. జిల్లా కార్యవర్గ

సూర్య



# లక్ష డప్పులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎమ్మార్పీస్



నూతనకల్, మేజర్‌న్యూస్ : ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును తెలంగాణ రాష్ట్రంలో వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7వ తేదీన హైదరాబాదులో జరిగే లక్ష డప్పులు వేయి గొంతుల సభను విజయ వంతం చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర సభకు సంబంధించిన కరపత్రంను ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు ఆదివారం ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్వాయి పరశురాములు మాదిగ, మండల అధ్యక్షులు గంగాధారి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు గంట రవిశంకర్, కోశాధికారి మదాసు దయాకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మనోజ్ కుమార్ మాదిగ, మహిళా జిల్లా విభాగం నవల, యశోద, విజయ్, ఇరుగు ముత్తయ్య మాదిగ, పాల్వాయి నాగరాజు మాదిగ, ఇరుగు కిరణ్ మాదిగ, శ్రీకాంత్, డప్పు శీను, నాయకపు మల్లేష్, కిరణ్, గంట రామకృష్ణ, బత్తుల సురేష్, పాల్వాయి రాకేష్, పాల్వాయి మధు, ములకలపల్లి గణేష్, పాల్వాయి కార్తీక్, కళాకారుడు ఉపేందర్, సాంస్కృతిక విభాగం మండల అధ్యక్షులు ఇరుగు వెంకన్న మాదిగ, పాల్వాయి గణేష్, బత్తుల మల్లయ్య,బత్తుల కుమార్, ఇరుగు మల్లయ్య, ధర్మారపు సతీష్, కంచనపల్లి సైదులు, దంతాల శ్రీను, పాల్వాయి రాజ్ కుమార్, ఇరుగు సతీష్, మండల వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యదర్శిలు తదితరులు పాల్గొన్నారు.

***తుంగతుర్తి :*** ఫిబ్రవరి 7వ తారీఖున హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల వేల




గొంతుల సాంస్కృతిక కార్యక్రమానికి పల్లె పల్లె నుండి ప్రతి మాదిగ డప్పు సంకన వేసుకుని కదిలి రావాలని తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు పోలేపాక వీరమల్లు పిలుపునిచ్చారు. ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో బిఆర్ అంబేద్కర్, బాబు జగన్జీవరావు పూలమాలలు వేసి నివాళులర్పించి మెయిన్ రోడ్డు పై డప్పుల దరువుతో భారీ ర్యాలీ నిర్వహించినారు. ఎర్ర అనుదీప్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవించే ప్రభుత్వం కాలయాపన చేయకుండా తెలంగాణ రాష్ట్రంలో వెంటనే ఏబిసిడి వర్గీకరణ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అదేవిధంగా లక్షల డప్పులు వేల గొంతుల కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. మాదిగ ఉద్యోగ సంఘం జిల్లా అధికార ప్రతినిధి మల్లెపాక రవీందర్ మాట్లాడుతూ ఈ ధర్మబద్ధమైన పోరాటానికి యావత్ సమాజం అండగా నిలబడిందని 58 కులాలు ఒక్కటై డప్పుల దరువుతో దండోరా దరువు వేసి ఏబిసిడి సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షులు మల్లెపాక సాయిబాబు, పోలేపాక అంజయ్య, కోటేష్, మల్లెపాక సుధాకర్, బొంకూరు జలంధర్, కత్తుల నరేష్, కొండగడుపుల నవీన్, కొండగడుపుల వెంక టేష్, తడకమల్ల సురేష్, బొంకూరి నవీన్, దంతాలపల్లి మనోజ్, పురుషోత్తం, గురవయ్య, వెంకన్న, ఎర్ర రమేష్, సురేందర్, వెంపటి రమేష్, పోలేపాక రవి, గడ్డం ఉమాశివ, కిరణ్, డప్పు విజయ్, ఉద్యమ సహచరులు పాల్గొన్నారు.

***కనగల్ :*** హైదరాబాదులో ఈ నెల 7 జరిగే లక్షడప్పులు, వెయ్యిగొంతుకల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీస్ నాయకులు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో 70 డప్పులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబెద్కర్ విగ్రాహంకు పూల మాలలు వేసి నినాధాలు చేసారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడు సుప్రింకోర్టు తీర్పును గౌరవించి ఎస్సీ వర్గీకరణను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలన్నారు.లక్షడప్పుల కార్యక్రమంలో ప్రతి మాదిగ బిడ్డ పాల్గోని జాతీయ అద్యక్షుడు మంద కృష్ణ మాదిగకు మద్దతు ప్రకటించాలన్నారు.కార్యక్రమంలో ఎమ్మార్పీస్ నాయకులు కరణ్‌జయరాజ్, కత్తుల జగన్,పెరిక అంజీ,కందుల మారయ్య, నాగరాజు, నర్సింహ్మా, శ్రీనూ, నాగర్జున, పందుల రాజు, పెరిక వెంకన్న తదితరులు పాల్గోన్నారు.

# బెస్తల్లో రాజకీయ చైతన్యం కలగాలి

## గుండు వెంకటేశ్వర్లు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ బెస్త సేవా సంఘం 18వ ఆవిర్భావ దినోత్సవాన్ని శ్రీనగర్ కాలనీలోని గంగపుత్ర సంఘంలో ఘనంగా నిర్వహించి నారు. తెలంగాణ బెస్త సేవా సంఘం సభ్యులు కేక్ పంచుకుని ఆనందాన్ని వ్యక్తం చేసినారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు బెస్తతో పాటు సంఘం వ్యవస్థాపకులు, ప్రముఖ కవి గాయకులు అంబటి వెంకన్న ముఖ్య అతిథిగా హాజరై తన పాటతో మాటతో సంఘం యొక్క ఆవిర్భావాన్ని గురించి సంఘం 2007 సంవత్సరం నుంచి వివిధ కార్యక్రమాలను తీసుకొని పోరాడిన విషయాలను ఆయన గుర్తు చేసినారు. “గంగమ్మ తల్లికి కన్నబిడ్డలం గంగపుత్రులం మేము బెస్తబోయిలం” అంటూ తన పాటతో ఉత్తేజపరిచినారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం ఉదృతంగా జరుగుతున్నటువంటి కాలంలో 2007లో మొదలైన తెలంగాణ బెస్త సేవా సంఘం పాదయాత్రతో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి సంఘం చేపడుతున్నటువంటి కార్యక్రమాలను తెలంగాణ రాష్ట్రంలో బెస్తలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలను, సభ్యత్వలలో ఇతర కులస్తులకు చోటు ఇవ్వడం గాని ఇట్లాంటి అనేక సమస్యల మీద నల్లగొండ జిల్లా లో 260 కిలోమీటర్ల పాదయాత్ర నిర్వహించి అనంతరం ఆనాటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డికి వినతి పత్రం సమర్పించినట్లు తెలియజేసినారు. అనం తరం తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో వినూత్న కార్యక్రమాలు చేపట్టి తెలంగా ణ రాష్ట్రంలో బెస్తలు “వలలు ఎనబెడదాం - తెలంగాణ రాష్ట్రాన్ని సాధిద్దాం” “సముద్రానికి చెరువుకు ఏ కోశానా పొత్తు కలవదు” అంటూ నినదించి నల్లగొండ జిల్లా మొదలు హైదరాబాద్, బొంబాయి, చెన్నై వంటి మహానగరాలలో ధూమ్ ధామ్ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేపట్టినటువంటి విషయాన్ని వారు గుర్తు చేసినారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అంబటి వెంకన్న స్థాపించినటువంటి తెలంగాణ బెస్త సేవా సంఘం బెస్తల సమస్యలను సాధించడమే కాకుండా తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక భూమిక పోషించినటువంటి విషయాన్ని ఆయన గుర్తు చేసినారు. నల్లగొండ ఫ్లైఓవర్ ముందు నుంచి గడియారం సెంటర్ వరకు చేపట్టినటువంటి కార్యక్రమం ఒక అద్భుతమైనటువంటి కార్యక్రమము అని, హైదరాబాదులో చేపట్టిన బెస్తల సెలయేటి ధూమ్ ధామ్ అనేటువంటి కార్యక్రమం మొత్తం తెలంగాణలో ఉన్నటువంటి బెస్తలను తెలంగాణ రాష్ట్ర సాధన వైపు మళ్ళించిందని ఆయన అన్నారు. అనాదిగా చేపలు పట్టడమే జీవనాధారంగా బతుకుతున్న బెస్తలను ఇతర అనేక కులాలు ఎలా బెస్తల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని వాళ్ల వృత్తిని చెరువులను డ్యూటీ చేసిన యో ఆయన గుర్తు చేసినారు. అమాయకులైన బెస్తలకు అన్యాయం చేస్తున్నారని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన అనంతరం మొదటి శాసనసభ సభలో చెరువుకుంటలపై బెస్తలకే తొలి ప్రాధాన్యత కల్పించాలని తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించినారు. అయినప్పటికీ ఆ సమస్య ఎప్పటిలాగానే ఉన్నది. అదే విధంగా హైదరాబాదు మహానగరంలో ట్యాంక్ బండ్ మీద బెస్తలు వల యన పెట్టిన దృశ్యాన్ని విగ్రహంగా మలిచి ఫిషర్ మాన్ అంటే బెస్తవాడు అనేటువంటి ఒక సంకేతాన్ని సూచించే విధంగా విగ్రహాన్ని పెట్టాలని, చిత్రపటాలు గీయించాలని ఆనాటి గవర్నమెంట్ కు కెసిఆర్ ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది. అదేవిధంగా చరిత్రను వక్రీకరిస్తూ ముదిరాజులను ఎలా ముందలేసి చేపలు పట్టే వృత్తి ముదిరాజులది అనేటువంటి ఒక దుర్మార్గమైన ప్రచారాన్ని చేస్తున్నారు. ఏకంగా పాఠ్యపుస్తకాలలో చేపలు పట్టేవాళ్ళు ముదిరాజులు అనేటువంటి తప్పుడు రాతలు రాస్తున్నారు. చరిత్రను వక్రీకరించారు. వీటన్నిటిని సవరించాలని చెరువుకుంటలపై బెస్తలకు ప్రత్యేకమైనటువంటి గుర్తింపును, ప్రాధాన్యతను ఇవ్వడమే కాకుండా ఫిషరీస్ డిపార్ట్మెంటులో ఫిషర్మెన్ పోస్టులను కేవలం బెస్తవారితోనే నియమించాలని డిమాండ్ చేయడం జరుగుతుంది. తెలం గాణ బెస్త సేవా సంఘం 18 వ వార్షికోత్సవం సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా మేము విన్నవించుకుంటున్నం. మా సమస్యలపై ప్రత్యేక దృష్టిని సారించడమే కాకుండా బెస్తలకు అన్ని రంగాలలో తగిన ప్రాధాన్యం కల్పించాలని, రాజకీయ అవకాశాలు కల్పించాలని అన్నారు. తెలంగాణ ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ గా మెట్టు సాయికుమార్ కు అవకాశం కల్పించినందుకు ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేసినారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులతో పాటు సంఘం సభ్యులు అంబటి మురళీధర్, పూర్ణచందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

ఇబ్బందులకు గురవుతున్నారని ప్రభుత్వం వెంటనే జర్నలిస్టుల సమస్యలు పరిష్కరిం చాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరుకై ఇప్పటికే యూనియన్ ఆధ్వర్యంలో మండలాల వారీగా రాష్ట్ర కమిటీకి నివేదిక అందజేయడం జరిగిందన్నారు. గత 40 సంవత్సరాలుగా గ్రామీణ విలేకరుల పక్షా న పోరాడుతూ జర్నలిస్టులకు అక్రిడేషన్ మంజూరు చేయడంలో, బస్సు పాసులు ఇప్పించడంలో టియుడబ్ల్యూజే యూనియన్ ఎంతో కృషి చేసింది అన్నారు. ముఖ్యం గా ఏళ్ల తరబడి జర్నలిస్టులుగా పని చేస్తున్నవారు ఒత్తిడికి గురై వివిధ జబ్బుల గురవుతున్నారని, సకాలంలో సరైన వైద్యం అందక మృత్యువాత గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులను యూనియన్ దృష్టిలో ఉంచుకొని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డిదృష్టికి తీసుకు వెళ్లామని హెల్త్ కార్డుల మంజూరు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా స్పందించేలా కృషి చేయాలని కోరడం జరిగిందని తెలిపారు. డెస్క్ జర్నలిస్టులతో సహా జర్నలిస్ట్ కుటుంబ సభ్యులందరికీ కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించేందుకు హెల్త్ కార్డులు మంజూరు చేసేలా కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. జిల్లాలో సభ్యత్వాన్ని పెంపొం దించేందుకు అన్ని మండల కమిటీలు కృషి చేయాలని కోరారు. అనంతరం యూని యన్ జిల్లా జనరల్ సెక్రెటరీగా కలిమెల నాగయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా మాదరి యాదగిరి, ప్రధాన కార్యదర్శిగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏళ్ల బయన్న, కోన్ రెడ్డి రామ్ రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో యూనియన్ రాష్ట్ర నాయకులు దోసపాటి సత్యనారాయణ, గిరిధర్, రంగా శ్రీనివాస్ రంగా శ్రీనివాస్, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు దూటి శ్రీనివాస్, చిన్న పత్రికల జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి నరసింహ సుందర్, రాంప్రసాద్, శివరామకృష్ణ వివిధ మండలాలకు చెందిన జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా మాదరి యాదగిరి

(మొదటిపేజీ తరువాయి)

సమావేశంలో జిల్లా ప్రెస్‌క్లబ్ అధ్యక్షునిగా మాదరి యాదగిరిని, ప్రధాన కార్యదర్శిగా దాసిరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఏళ్ల బయన్న, కోన్ రెడ్డి రామ్ రెడ్డిలను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన యాదగిరి మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తానని, జర్నలిస్టులకు రావలసిన అక్రిడేషన్, ఇండ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. జిల్లాలోని వివిధ మండలాల జర్నలిస్టుల సమస్యలను జిల్లా కార్యవర్గం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కార్యవర్గ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి, నూతనంగా ఎంపికైన జిల్లా ప్రధాన కార్యదర్శి కలిమెల నాగయ్య, టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర నాయకులు దోసపాటి సత్యనారాయణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు దోటి శ్రీనివాస్, చిన్న పత్రికల అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, రంగా శ్రీనివాస్, గిరిధర్ వివిధ మండలానికి చెందిన జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సమస్యలను పరిష్కరిస్తున్న పంగరెక్క స్వామి



భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణ పురపాలక సంగం 8వార్డు పరిధిలోని సీతనగర్‌లో కొత్త కరంట్ స్థంబాలు వేయించి కరెంట్ కనెక్షన్ లాగి వాటికి కొత్త ట్యూబ్ లైట్స్ ఫిట్ చేపియడం జరిగింది అది కాస్త అటుగా వెళ్లే వాహనదారులు, పాదచారులకు ఇబ్బంది లేకుంట చూసినారు మాజీ కౌన్సిలర్ పంగ రెక్క స్వామి. ఈ సందర్భంగా పంగ రెక్క స్వామి మాట్లాడుతూ కరెంటు స్తంభం లైట్స్,ప్రజలు ఇబ్బంది ఉండటంతో నిత్యం వందలాది వాహ నాలు రాకపోకలు సాగుతుంటాయి. అంతేగాకుండా పాదచారులు నిత్యం ఆ రహదారిపై ఏదో ఒక పని మీద తిరుగుతూనే ఉంటారని, దీంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని స్థానికులు భయాందోళన గురవుతున్నారు అని అన్నారు. దానికి వెంటనే మరమ్మత్తులు చేయించారు. ఈ కార్యక్రమంలోసబితా గోపాల్ పురపాలక ఎలక్ట్రానిక్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# భారత్‌లో బ్రెయిన్ ట్యాప్ ఆధునిక మెదడు ఫిట్నెస్ టెక్నాలజీ ఆవిష్కరణ



బంజారాహిల్స్, మేజర్ న్యూస్: హైదరాబాద్లో టీ హబ్లో బ్రెయిన్ ట్యాప్ ఆధ్వర్యంలో అత్యాధునిక మెదడు ఫిట్నెస్ టెక్నాలజీని కజకిస్తాన్ గౌరవ కాన్సుల్ నవాబ్ మీర్ నాసిర్ అలీ ఖాన్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రెయిన్ ట్యాప్ వ్యవస్థాపకుడు, సహ సీఈఓ డాక్టర్ పాట్రిక్ పోర్టర్, సహ వ్యవస్థాపకురాలు, సీఎంఓ సింథియా పోర్టర్, బ్రెయిన్ ట్యాప్ బోర్డు డైరెక్టర్ విషాల్ బైజాల్, చీఫ్ సైన్స్ ఆఫీసర్ డాక్టర్ ఫ్రాన్సిస్కో సిడ్రల్, నిర్వాణ న్యూరో ప్రైవేట్ లిమిటెడ్ సీఓఓ ఛయల్ బైజాల్, బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ హర్షిల్ మౌన్ పాల్గొన్నారు. ఈ టెక్నాలజీ మానసిక స్పష్టతను పెంచడానికి, ఒత్తిడిని తగ్గించడానికి, మెదడు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడుతుందని డాక్టర్ పాట్రిక్ పోర్టర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రఖ్యాత న్యూరాలజిస్ట్ డాక్టర్ ఓం ప్రకాష్ మాట్లాడుతూ, బ్రెయిన్ ట్యాప్ భారతదేశంలో మానసిక ఆరోగ్యాన్ని, మెదడు సామర్థ్యాన్ని తిరిగి నిర్వచించేందుకు సిద్ధంగా ఉందన్నారు. విశిష్ట అతిథులుగా మాజీ ఐపీఎస్, మాజీ డీజీ (జైలు) వీకే సింగ్, రెడ్ క్రాస్ సొసైటీ తెలంగాణ చైర్మన్ అజయ్ మిశ్రా, ఎల్వీ ప్రసాద్ ఐ ఇనిస్టిట్యూట్ డాక్టర్ సుభద్రా జలాలి, అపోలో హాస్పిటల్స్ కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ ఆశిష్ చౌహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన : కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్,శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ హోలిస్టిక్ హస్పిటల్స్ ఆధ్వర్యంలో కమల ప్రసన్న నగర్ కమ్యూనిటీ హాల్ లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి కాలనీ వాసులతో కలిసి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు పాల్గొన్నారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ హోలిస్టిక్ హస్పిటల్ సంస్థ నిరుపేద ప్రజల ఆరోగ్యం మెరుగుపడే విధంగా ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని కోరారు. ఉచిత వైద్య శిబిరాన్ని ప్రజలందరూ ఈ సేవలను వినియోగించాలని కోరారు. ఈ మెడికల్ క్యాంప్ లో కార్డియాలజీ 2డి ఈకో, ఈసీజీ, ఐ చెకప్, డెంటల్ చెక్ అప్ ,జనరల్ చెకప్ నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శేఖర్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా...బీఆర్ఎస్ నేత బుద్ధి నర్సింగ్ రావు బర్త్ డే సెలబ్రేషన్స్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి డివిజన్ బీఆర్ఎస్ ఉపాధ్యక్షుడు, న్యూ వెంకటేశ్వరనగర్ కాలనీ అధ్యక్షుడు బుద్ధి నర్సింగ్ రావు తన జన్మదిన వేడుకను బంధు మిత్రులు, శ్రేయోభిలా షులు,బీఆర్ఎస్ నాయకులు, కాలనీ అసోసియేషన్ నాయ కులు ఆయనను కలిసి పూలబొకే, శాలువా లతో ఘనంగా సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. వారందరి ఆనందోత్సాహాల నడుమ ఆయన కేక్ కట్ చేసి, వారికి తినిపించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు భాగ్యానం ద్, ఉప్రశీ, గౌలీకర్ శైలేంధర్, సాధిక్, బాల స్వామి,రాణిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# మహా కుంభమేళా బయలుదేరి వెళ్లిన జగద్గిరిగుట్ట సగర సంగం ప్రతినిధులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, జగద్గిరిగుట్ట సగర ఉప్పర సంఘం ప్రతినిధుల బృ ఎందం అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర దర్శనంతో పాటు మహా కుంభమేళా కార్యక్రమానికి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. జగద్గిరిగుట్ట సగర సంగం కార్యాలయం నుండి సాయంత్రం ఐదు గంటలకు బస్సు బయలుదేరి వెళ్లింది. మహా కుంభమేళతో పాటు అయోధ్యలోని భవ్య శ్రీ రామ మందిర దర్శనం, ప్రయాగ్రాజ్, గయా, బుద్ధగయ, వారణాసి, నైమిశరణ్యం, చిత్రకూట్ తదితర పుణ్యక్షేత్రాలను దర్శించుకుని ఈనెల10 వ తేదీన హైదరాబాద్కు చేరుకోనున్నట్లు సగర సంగం ప్రతినిధులు తెలియజేశారు. మహా కుంభమేళాకు బయలుదేరిన వారిలో జగద్గిరిగుట్ట సాగర సంగం స్టీరింగ్ కమిటీ చైర్మన్ కె.పి.రాంసాగర్, వైస్ చైర్మన్ మోడల రాములు సాగర్, స్టీరింగ్ కమిటీ సభ్యులు ఆస్కానీ శ్రీనివాస్ సాగర్, (కన్మనూరు) దేశెట్టి గోపాల్ సాగర్, గౌరవ సలహాదారులు ఆస్కానీ కొండయ్య సాగర్, సగర సంగం నాయకులు గౌని ఆంజనేయులు సాగర్, మోడల బాలరాజు సాగర్, ఎం వెంకటరమణాసాగర్, కే శేఖర్ సాగర్, వి ప్రభాకర్ సాగర్, ఎస్ విష్ణు సాగర్, పి బీముడు సాగర్, ఎం. అనిల్ సాగర్, జి శ్రీనివాస్ సాగర్, గౌని సంజమ్మ, ఏ. తిరుపతమ్మ సాగర్, ఏ. లక్ష్మీసాగర్, డిబి సమ్మసాగర్, మోడల రాధా సాగర్ తదితరులు తరలి వెళ్లారు.

# ప్రజా నేత పద్మారావును పరామర్శించిన అంబాల

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : మాజీ మంత్రి,మాజీ డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ ఎమ్మెల్యే తిగుళ్ల పద్మారావు గౌడ్ ను గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణ గౌడ్ ఆదివారం పరామర్శిం చారు. గత వారం ఉత్తరాఖండ్ పర్యట నలో గుండె పోటుతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఈ నేపథ్యంలో స్వగృా ఎహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎమ్మెల్యేను ఆయన పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాలెల బాలక్రిష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్లను పెంచాగనే వర్గీకరణ చేయాలి

★ప్రత్యేక కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలి

★ఎస్సీ 57 ఎంబిఎస్సి కులాల నేతల డిమాండ్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జనాభా దామాషా ప్రకారం దళితులను వర్గీకరించకుండ, ఎంపెరికల్ డేటా ప్రకారం వర్గీకరణ చేయాలని ఎస్సీ 57 ఎంబిఎస్సి కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏడు శాతం రిజర్వేషన్లను ప్రత్యేకంగా ఉప కులాలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన 57 ఎస్సీ కులాల నేతలతో కలిసి మాట్లాడారు. దశాబ్దాల కాలంగా రిజర్వేషన్లలో ఎంబీఎస్సీకులాలకు అన్యాయం జరుగుతుందని ఆవేదన చెందారు. 15% రిజర్వేషన్లలో మాల మాదిగలే ఇప్పటివరకు లబ్ధి పొందాలని చెప్పారు. రిజర్వేషన్లు పెంచాక వర్గీకరణ చేయాలని కోరారు. 57 కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పాండు, శ్రీనివాస్ ,పరమేష్, దక్కలి అశోక్, చిందు ధనుంజయ్, సంపత్ ,దివాకర్, మల్లేష్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు

# స్వప్నవే ణువేదో సంగీత మాలపించే...!

## కళారంగానికి 'ఓంకారం' సత్యసంగీత!



ముషీరాబాద్,మేజర్న్యూ : సత్యసంగీత ఇంటర్నేషనల్ సేవా సాంస్కృతిక ఫౌండేషన్-అద్యక్షులు శ్రీంకార్‌రాజు , తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ప్రతిభాపురస్కారాల కార్యక్రమాన్ని త్యాగరాయగానసభలో నిర్వహించారు. సంగీత విభావరి నిర్వహించారు. సామాజిక చైతన్యమూర్తులకు , వైద్యులకు ఆత్మీయ పురస్కారాలు, వెండి తెర తారలు, కళాకారులకు ప్రతిభాపురస్కారాలను ప్రదానం చేసారు. సత్యఇంటర్నేషినల్ ఘంటసాల పురస్కారాలను ప్రదానం చేసారు..తెలంగాణరాష్ట్ర శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు, బీసీ కమిషన్ పూర్వ ఛైర్మెన్ డా.వకుళాభరణం కృష్ణమోహన్‌రావు,,వంశీరామరాజు,హనుమంతరాయశర్మ, శంకరనారాయణ, శశిబాల,దైవజ్ఞశర్మ,సుష్మ (మిసెస్ ఇండియా , మిసెస్ యూనివర్స్ ),వరదరాజు స్వామి(వెంకటేశ్వరస్వామి దేవాలయం) అతిథులుగా హాజరయ్యారు. అమరగాయకుడు ఘంటసాల సినీగీతాలను ప్రముఖ గాయనీ గాయకులు ఆలపించి మంత్రముగ్ధులను చేసారు. పాత పాటల్లో మంచి సాహిత్యం ఉంటుందని నిర్వాహకుడు ఓంకార్ రాజు పేర్కొన్నారు.తెలిసిందిలే తెలిసిందిలే నెలరోజు నీ రూపు తెలిసిందిలే,ఇలాగే ఇలాగే సరాగమాడితే ,స్వప్న వేణెవేదో సంగీతమాలపించే,నన్ను వదిలి నీవు పోలేవులే,కృషివుంటే మనుషులు రుషులవుతారు తదితర పాటలను గాయనీ గాయకులు ఆలపించారు. గాయనీ గాయకులు ప్రశాంతి, రామకృష్ణ తదితరులు సుమధురంగా సినీగీతాలను ఆలపించారు. బ్యూటీ కాంటెస్ట్ సుష్మ(మిసెస్ ఇండియా/మిసెస్‌యూనివర్స్)ను ఘనంగా సత్కరించారు.



# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1999- 2000 పదో తరగతి బ్యాచ్ రజతోత్సవ వేడుకలు- పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. 25 ఏళ్ల క్రితం పదవ తరగతి పూర్తి చేసి వివిధ ప్రాంతాలలో స్థిరపడిన వారంతా తిరిగి కొంపెల్లి పాఠశాలను సందర్శించి ఎంతో ఆనందంగా గడిపారు. తాము చదివిన పాఠశాలను, పాఠశాల గదులను సందర్శించి సందడి చేశారు. ఆ రోజుల్లో తాము కూర్చున్న బెంచీలలో కూర్చొని ఆనందాన్ని వ్యక్తం చేశారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులకు పూలు చల్లుతూ స్వాగతం ఘనంగా స్వాగతం పలికారు. తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులతోనే తిరిగి పాఠాలు బోధింపజేసుకుని అనుభూతిని పొందారు. వేడుకలకు అప్పటి ప్రధానోపాధ్యాయులు కుకునూరు రంగారెడ్డి, ఉపాధ్యాయులు ముచర్ల శ్రీనివాస్, సోమవరపు రాములు, దేవరశెట్టి జనార్ధన్ ,రామ సహాయం అశోక్ రెడ్డి, అటెండర్ రాములు హాజరయ్యారు. సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ పాఠశాలతో తమకున్న అనుబంధం, చదువుకున్న రోజులలో పాఠశాలలో జరిగిన సంఘటనలు అనుభూతులను వివరిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. తాము చదువు చెప్పిన విద్యార్థులు ఎదిగి ఉన్నత స్థానాల్లో స్థిరపడితే మొట్టమొదటిగా తామే సంతోషపడతామని, ఈ విధంగా కొంపల్లి పాఠశాల విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకోవడం ఆనందంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉపాధ్యాయులు విద్యార్థుల మధ్య గత ఆత్మీయతను పంచుకునే ఒక గొప్ప వేడుకన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు రూ. 50 వేల విలువైన అవసరమైన వస్తువులను అందిస్తామని పూర్వ విద్యార్థులు ప్రకటించారు.

# క్రికెట్‌లో రాణించి కోదాడకు పేరు తేవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో భారీ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం అభినందనీయమని కోదాడ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మహబూబ్ జానీ, ప్రస్తుత వైస్ చైర్మన్ బషీర్లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో లగాన్ టీం కోదాడ జూనియర్ క్రికెటర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ సీనియర్ క్రికెట్ లెజెండ్ పోటీల బహుమతి ప్రధానోత్సవాల కార్యక్రమాల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. క్రీడలు ఐకమత్యానికి స్నేహభావానికి ప్రతీకలు అన్నారు. వివిధ వృత్తులు నిర్వహించుకుంటూ క్రికెట్ క్రీడను ప్రతిభావంతంగా ఆడడం అభినందనీయమన్నారు. క్రీడాకారుల్లో స్ఫూర్తిని అభినందించారు. టోర్నమెంట్ కు మొత్తం ఎనిమిది జట్లు రాగా హోరాహోరీగా జరిగిన ఈ పోటీల్లో ప్రథమ బహుమతి బిబిఎంసీ ఏటీమ్, ద్వితీయ బహుమతి ఎంఎంఎఫ్‌సి తృతీయ బహుమతి సహారా యూత్ జట్లు కైవసం చేసుకున్నాయి టోర్నమెంట్లో బెస్ట్ బ్యాట్స్మెన్‌గా బి బి ఎంసి క్రీడాకారుడు సర్కిల్ ఇన్స్పెక్టర్ గౌస్ అందుకోగా బెస్ట్ బౌలర్గా బిబిఎంసీ క్రీడాకారుడు జాకీర్ షీల్డు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేక్ నయీమ్, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గట్ల నరసింహారావు, నాయకులు పంది తిరపయ్య గంధం పాండు, మాజీ కౌన్సిలర్ ఖా, ఫయాజ్ భాయ్, నిర్వాహకులు షేక్ దస్తగీర్ అజ్జు, ఆత హర్, మహమూద్, షారు, సుభాని ప్రధాన దాతలు బి బి ఎం సి బి టీం జానీ, బి బి ఎం సి సీనియర్ టీం సభ్యులు, పలువురు సీనియర్ జూనియర్ క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జెడ్పీటీసీ



గుర్రంపోడ్, మేజర్‌న్యూస్ : గుర్రంపోడ్ మండలం తానేదార్‌పల్లి గ్రామానికి చెందిన పగిళ్ల అశోక్- కావేరిల వివాహ మహోత్సవం ఆదివారం కొప్పోలు క్రాంతి ఫంక్షన్ హాల్ నందు జరిగినది. ఈ వివాహ మహోత్సవానికి గుర్రంపోడు మండల మాజీ జెడ్పీటీసీ గాలి రవికుమార్ గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రంపోడు మాజీ సర్పంచ్ సయ్యద్ మియా, రావుల సైదులు (ఆర్.ఎస్) గౌడ్, షేక్ సయ్యద్ మియా, రావుల శ్రీనివాస్(టీ.ఎస్)గౌడ్, పోలేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.



***గుర్రంపోడ్ :*** బిఆర్ఎస్ సమయంలో ప్రతి ఒక్క రైతుకు రైతు బంధు ద్వారా ఎకరాకు 10,000 రూపాయల ఆర్థిక సాయం అందించిన ఘనత కేసీఆర్. కాంగ్రెస్ పాలకుల రాజ్యంలో ఎన్నికల్లో ఇచ్చిన మాట 15,000 వేలు ఎకరాకు రైతు భరోసా అమలు చేస్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు కేవలం 12,000వేలు ఎకరాకు కానీ మాట మార్చింది నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున అని అది కూడా కాంగ్రెస్ సర్పంచ్ ఉన్న గ్రామాలకు మాత్రమే ఎంచుకోవడం దారుణం. ఎక్కువ మంది రైతులు ఉన్న గ్రామాన్ని ఎంపిక చేయకుండా తక్కువ మంది ఉన్న గ్రామాలకు రైతులకు మాత్రమే అమలు చేస్తామని చెప్పడం చాలా దుర్మార్గం చాలా సిగ్గు చేటు. ఎన్నికల్లో మాయ మాటలు చెప్పి ప్రజలను మభ్యపెట్టి రైతుబంధు ఇప్పుడు తీసుకుంటే 10,000 కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినంక తీసుకుంటే 15,000 అని చెప్పిన రేవంత్ రెడ్డి. అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో ఇచ్చిన మాటను మరిచి రైతులను మోసం చేసి ఎకరాకు 12 వేలు అని ఊసరవెల్లిలా మాట మార్చిన రేవంత్ రెడ్డి. రైతు భరోసా పథకం ద్వారా ఎకరాకు 12,000 ప్రతి ఒక్క రైతుకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇస్తామని చెప్పి మార్చి 31 అని మాట మార్చిన కాంగ్రెస్ సర్కార్. రేవంత్ రెడ్డి రైతులకు, ప్రజలకు చేసిన మోసానికి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ నాయకులు, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# బోనాల పండుగ వేడుకల్లో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట మండలం మాసాయిపేట గ్రామంలో ఆదివారం పోచమ్మ తల్లి బోనాల పండుగ వేడుకల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. బోనాల పండుగకు విచ్చేసిన బీర్ల అయిలయ్యకి గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్తులు బీర్ల అయిలయ్యకి శాలువాతో సత్కరించారు.



# బీజేపీ జిల్లా అధ్యక్షుడుగా ఉట్కూరి అశోక్ గౌడ్



రాజాపేట, మేజర్‌న్యూస్ : భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన అధ్యక్షుడుగా ఊట్కూరి అశోక్ గౌడ్ నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. రాజాపేట మండల కేంద్రానికి చెందిన అశోక్ గౌడ్ సాధారణ కార్యకర్తగా బీజేపీలో చేరి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండి అంచలంచలుగా ఎదిగి ఒక జాతీయ పార్టీకి జిల్లా అధ్యక్షునిగా నియమించారు. రాజపేట మండల నుంచి ఇంత వరకు ప్రాంతీయ,జాతీయ పార్టీలకు చెందిన ఏ ఒక్క నాయకుడికి జిల్లా అధ్యక్షుడి అవకాశం రాలేదు, మండలానికి చెందిన అశోక్ గౌడ్ కి రావడంతో బీజేపీతో పాటు వివిధ పార్టీల నాయకులు హర్షం వ్యక్తం చేసి, శుభాకాంక్షలు తెలిపారు.

# క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

## ఎస్ఐ కృష్ణారెడ్డి



మర్రిగూడ, మేజర్‌న్యూస్ : క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్సై మునగాల కృష్ణారెడ్డి అన్నారు. శ్రీ రామలింగేశ్వర స్వామి ఉత్సవాలలో భాగంగా వట్టిపల్లి ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నీ శనివారం ఎస్సై ప్రారంభించి మాట్లాడారు. మొదటగా క్రీడాకారులను పరిచయం చేసుకుని క్రీడలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని గెలుపు ఓటములు సహజమని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడాల అల్వాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎడ్ల కాశయ్య, దేవాలయ చైర్మన్ సిరిసవాడ బిక్షం, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి నాగరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సల్వోజు బిక్షమాచారి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు ఎన్నికలు కోడ్ ఉల్లగించడం హేయమైన చర్య

## బోనగిరి దేవేందర్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉండగా నల్గొండ పట్టణంలో కాంగ్రెస్ నాయకుల ఫోటోలతో కూడిన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి.. పట్టణ ఎమ్మెల్సీ ఓటర్లను ప్రభావితం చేయడానికి మరియు భయభ్రాంతులకు గురి గురిచేసారంటూ స్థానిక మున్సిపల్ కమిషనర్‌కు వెంటనే ఫ్లెక్సీలు తొలగించాలని ఫిర్యాదు చేసినప్పటికీ... పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించి తన విధులను విస్మరించినారు. ఫ్లెక్సీలను తొలగించకుండా వారికి వత్తాసు పలికే విధంగా ప్రవర్తించినాడు. ఈ అధికారుల ఎన్నికల్లో కొనసాగితే ఎన్నికల న్యాయబద్ధంగా సక్రమంగా జరవగని ప్రజలు రాజకీయ పార్టీ నాయకులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కావున అతనిపై చట్టరీత్యా చర్యలు తీసుకొని అతనిని వెంటనే విధుల నుండి తొలగించాలని, కోరుతూ భారత ఎన్నికల కమిషనర్‌కు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు జిల్లా ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేశారు.ఖ

# కేంద్ర బడ్జెట్ పేదల వ్యతిరేక బడ్జెట్



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ ః పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలసీతారామన్ ప్రవేశపెట్టిన కేంద్రబడ్జెట్ పేదల వ్యతిరేక బడ్జెట్ అని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పోసనబోయిన హుస్సేన్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని అమరవరం గ్రామంలో కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ వ్యవసాయ కూలీలతో కలసి ఆయన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి గత సంవత్సరం కేటాయించిన 63 వేల కోట్లు మాత్రమే ఉన్నదని,ఇంకా అదనంగా పెంచలేదన్నారు. సంవత్సరానికి 200రోజుల పనిదినాలు పెంచుతూ రోజుకు కూలీ 600 రూపాయలు ఇవ్వాలని దేశవ్యాప్తంగా పోరాటాలు చేస్తున్నప్పటికి పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పట్టణ ప్రాంతాలలో కూడా పేదలు పెరుగు తున్నారని, ఉపాధిహామీ పథకాన్ని ప్రారంభించాలని అనేకమార్లు సూచించాము కానీ ఆ ప్రస్తావనే తే లేదన్నారు. రైతు సమస్యలపై, కనీస మద్దతు ధర పైన ఢిల్లీ సరిహద్దులో రైతులు పోరాటం చేస్తున్నా రైతులకు కనీస మద్దతు ధర మర్చిపోయారని పేదల బడ్జెట్ అని చెప్పటం ఎంతో మోసపూరిత మైన కుట్ర అని అర్థమవుతుందన్నారు. కేంద్ర బడ్జెట్ బిజెపి రాజకీయ ప్రయోజన కోసం పెట్టిన బడ్జెట్ అని విమర్శించారు. ఈ బడ్జెట్‌ను వ్యతిరేకించాలని ఆయన ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వ్యకాస, రైతు సంఘం నాయకులు తేనె రాములు, షేక్ సైదా, తేనె లింగమ్మ, పోసన బోయిన గోవిందమ్మ, షేక్ బాలసైదులు, దుబా వెంకయ్య, చిలకమ్మ, వీరమ్మ, సైదమ్మ, కనకదుర్గమ్మ పాల్గొన్నారు.



**సూర్యాపేట టౌన్ ః** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లు పెట్టుబడిదారులకు, ఉన్నత వర్గాలకు అనుకూలంగా ఉందని, పేద మధ్య తరగతి ప్రజలకు, కార్మిక రైతు వ్యవసాయ కూలీలకు పూర్తిగా విరుద్ధంగా ఉందని వెంటనే దీనిని సవరించి బడ్జెట్‌ను పేద మధ్య తరగతి వర్గాల ప్రజల కోసం పెంచే విధంగా చర్యలు చేపట్టాలని అఖిల భారత వ్యవసాయ కార్మిక సమాఖ్య (ఏఐఏడబ్ల్యుఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వరికుప్పల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పత్రిక విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రైవేటీకరణ విధానాల వల్ల పేద మధ్య తరగతి ప్రజలకు కార్మికులకు రైతులకు వ్యవసాయ కూలీల మనుగడకు ఆటంకంగా మారిందని మొత్తం సేవా రంగం కుదేలు అయి పోయిందని విద్యా వైద్యం ఉపాధి కరువై కార్మికులకు కనీస వేతనాలు కూడా అందక అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బడ్జెట్ ఫలాలు శ్రామిక వర్గాలకు మేలు చేసే రకంగా ఉండేలా సవరణలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**కోదాడ :** వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు అసెంబ్లీలో



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతా బాబు మాదిగ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని అంబేద్కర్ కాలనీలో ఫిబ్రవరి 7న హైదరాబాద్ లో జరిగే లక్షల డప్పులు, వేలగొంతుల మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో వర్గీకరణ సాధించుకొనుటకై మందకృష్ణ మాదిగ తలపెట్టిన మహాసభకు తమ మద్దతు తెలిపామని,ప్రతి ఒక్క మాదిగ బిడ్డ సంకనా డప్పు వేసుకొని హైదరాబాదులో జరగబోయే సభకు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం మేరకు తక్షణమే ప్రభుత్వాలు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఇన్చార్జి బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని మాదిగ, జిల్లా నాయకులు పిడమర్తి బాబురావు, కందుకూరి నాగేశ్వరరావు, బల్లె పంగు స్వామి, కుదుముల చిన్న వెంకయ్య, సంజీవ్ రావు, కొత్తపల్లి శ్రీను, లింగారావు, కుదుముల కళ్యాణ్, పంది వెంకటేశ్వర్లు, శ్రీను, శ్రావణ్,సోమపంగు శ్రీను, కర్ల మనోజ్ పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** పార్లమెంట్ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీరారామన్ ప్రవేసపెట్టిన బడ్జెట్‌ను వ్యతిరేకిస్తున్నాం ఆని సిపిఐ మాస్ లైన్ తుంగతుర్తి డివిజన్ కార్యదర్శి నాగయ్య అన్నారు. ఆదివారం విలేకరుల సమవేశంలో వారు మాట్లడుతు కేంద్ర మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని అన్నారు. బడా కార్పోరేటర్‌లకు ,బడా కార్పోరేట్ శక్తులకు తాయిలాలు ప్రవేశపెట్టిన కేంద్రం మరోసారి తాము కార్పోరేట్ శక్తులకు అనుకూలం అని నిరూపించుకుంది. ఈదేశ మూలవాసులైన ఆదివాసి,దళితుల,మహిళల అభివృద్ధి కొరకు ఏలాంటి పథకాలు లేవని,విధ్య,వైద్యానికి బడ్జెట్ కెటాయింపుల్లో ఏమాత్రం న్యాయం జరగలేదన్నారు. మహిళా సాధికారత అనే అంశాన్ని బడ్జెట్‌లొ పూర్తిగా మర్చిపోయారని ,నూటికి 70శాతంగా ఉన్న వ్యవసాయకూలీలకు ,దినసరి కూలీలకు దిక్కులేకుండా పోయిందని అన్నారు.ఉపాది హామీఊసేలేదని రైతులకు సబ్సీడీలు ఇవ్వకుండా కేవలమ కార్పోరేట్ శక్తులకు రాయితీలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఇది పీడిత ప్రజల వ్యతిరేక బడ్జెట్ అని దేశ ప్రజలంతా దిన్ని వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కందుకూరి కొండయ్య, గోగుల వీరబాబు,రాయిల తాజకుమార్, పాలబిందెల రాములు,నాగయ్య,అర్వపల్లి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా

# అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలుపుంచుకుందాం



భువనగిరి, మేజర్‌న్యూస్ : నల్గొండ-వరంగల్-ఖమ్మం ఉపాధ్యాయ నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ, అధ్యాపక సంఘాలు బలపరిచిన అలుగుబెల్లి నర్సిరెడ్డిని గెలిపించాలని కోరుతూ యాదాద్రిభువనగిరి జిల్లా ఉపాధ్యాయ సంఘాల సంయుక్త జిల్లా స్థాయి సమావేశము భువనగిరిలో జరిగింది. ఈ సమావేశములో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్.సతీష్ కుమార్లు మాట్లాడుతూ విద్యారంగా, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కావాలంటే నిజాయితి పరుడైనా, పోరాట పటిమ, ఉపాధ్యాయ, విద్యారంగ అంశాలపై మంచి అవగాహనా కలిగిన అలుగుబెల్లి నర్సిరెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో టిఎస్‌యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, టిపిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం. వెంకట్ రెడ్డి, టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర సభ్యులు మిర్యాల దామోదర్, జిల్లా కోశాధికారి బొమ్మగాని ముత్యాలు, టాప్రా నాయకులు డి.బుచ్చిరెడ్డి, జిల్లా కార్యదర్సులు పి.వెంకట్ రెడ్డి, కెబివి మేరీ, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎం.రామకృష్ణరెడ్డి, జిల్లా నాయకులు లింగయ్య, మజీద్ బాబా, ఎస్.పరమేశం, ఎం.అంజయ్య, జి.ప్రభాకర్, అనిత, ఎస్.ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కెఎంఆర్ సురక్ష ఆసుపత్రి ప్రారంభం

భువనగిరి, మేజర్‌న్యూస్ : భువనగిరి పట్టణంలోని స్థానిక ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన ఆసుపత్రిని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం కయితీ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లలకు భువనగిరిలో ఎన్నడూ లేని విధంగా అన్ని సేవలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో డా॥ ఆర్చిత రెడ్డి, డా॥ పి.మేఘ కయితీ మణికంత్ రెడ్డి, జిల్లా గ్రంధాలయం చైర్మన్ అవైస్ చిస్తీ, గొంగిడి మహేందర్ రెడ్డి, ఎనబోయిన ఆంజనేయులు, చింతల క్రిష్టయ్య, పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కూర వెంకటేష్. కైరంకొండ వెంకటేష్ తదితరులు పాల్గున్నారు.



### గట్టు జాతరకు మునుపెన్నడు లేని విధంగా

# నిధులు మంజూరి చేయడం హర్షణీయం

సూర్యాపేట, మేజర్‌న్యూస్ ః పెద్దగట్టు (గొల్లగట్టు) లింగమంతుల స్వామి దేవస్థానం అభివృద్ధికి మునుపెన్నడు లేనివిధంగా ఒకేసారి 5 కోట్ల రూపాయల నిధులు కేటాయింపు చేయడం హర్షణీయమని దేవస్థానం చైర్మన్ పోలెబోయిన నర్సయ్య యాదవ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జాతరకు 5 కోట్ల రూపాయల మంజూరి చేస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన విలేకరులతో మాట్లాడుతూ నిధుల కేటాయింపుకు కృషి చేసిన తెలంగాణ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి, మాజీ మంత్రి, సూర్యాపేట నియోజక వర్గ ఇంచార్జి రాంరెడ్డి దామోదర్ రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. వారితోపాటు ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పిసిసి సభ్యులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్, డీసీసీ అద్యక్షుడు, వ్యవసాయ రైతు సంక్షేమ కమిటి సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్‌ల సహకారం మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా జాతర కమిటితోపాటు యాదవ సమాజం తరపున తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు వివరించారు.

# రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీలు ప్రారంభం

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల కబడ్డీ పోటీలను పట్టణంలోని జడ్‌పిహెచ్‌ఎస్ పాఠశాలలో కబడ్డీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న కబడ్డీ పోటీలను ఉమ్మడి నల్లగొండ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు అల్లం ప్రభాకర్‌రెడి ఆదివారం ప్రారంభించారు. ఈ కబడ్డీ పోటీలలో సూర్యాపేట జిల్లా జట్టుకు చెందిన సుమారు 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కబడ్డీ క్రీడాకారులకు నూకల సందీప్‌రెడ్డి క్రీడాదుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కబడ్డీ అసోసియేషన్ మండల కార్యదర్శి పంగ సైదులు,శెట్టి రామచంద్రరావు, నామ నరసింహారావు, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరెడ్డి, అడహక్ కమిటీ జిల్లా కన్వీనర్ కార్తయ్య,గజ్జల కోటేశ్వరరావు, ఇంజమూరి శ్రీకాంత్,ఎం.డి కలీం పాల్గొన్నారు. ఎంపికైన జిల్లా కబడ్డీ జట్టు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో పాల్గొనే సూర్యాపేట జిల్లా పురుషుల సీనియర్ కబడ్డీ జట్టు ఎంపికైనట్లు అడహాక్ కమిటీ చైర్మన్ కన్వీనర్ ఆర్.భూలోకరావు, జి.కార్తయ్య తెలిపారు. ఈ నెల 4 నుండి 7వ తేదీ వరకు జరిగే 71వ అంతర్ జిల్లాల రాష్ట్రస్థాయి పురుషుల కబడ్డీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

**ఎంపికైన క్రీడాకారులు**

బి.సతీష్, ఎస్.అనిల్, కె.సాయి, ఏ.నవీన్, బి.శ్రీకాంత్, బి.జానకిరాములు, బి.సైదులు, పి.కార్తీక్, టి.వినోద్, ఎం.జానీ, బి.మాధవరెడ్డి, కె.వీరస్వామిలు ఎంపిక అయ్యారు. ఈ క్రీడలకు కోచ్ సిహెచ్ వినయ్, మేనేజర్‌గా కర్ణాకర్ వ్యవహరించారు.

# రజక సంఘం పట్టణ కమిటి ఎన్నిక

తిరులగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి రజక సంఘం పట్టణ కమిటిని రజక సంఘం నాయకులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లొ రజక సంఘం నాయకులు సమావేశంమై తిరుమలగిరి పట్టణ రజక సంఘం అధ్యక్షులుగ ఆమనగంటి సత్యం, ప్రధాన కార్యదర్శిగా పులిమామిడి భిక్షం,కోశాధికారిగా పులిమామిడి పరుశురాం లను మరియు కమిటి సభ్యలను ఎన్నుకున్నారు.ఈకార్యక్రమంలో రజక సంఘం నాయకులు పాల్గోన్నారు.

# విరమణ పదవికి మాత్రమే ప్రజా సేవకు కాదు

### మాజీ కౌన్సిలర్ ఎల్సోజు నరేష్

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరమలగిరి మున్సిపాలిటిలోని 11 వార్డు కౌన్సిలర్‌గా ఏల్సొజు నరేష్ పదవి కాలం ముగియడంతో వార్డు ప్రజలు నరేష్‌కు పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. మాకు నిత్యం అందుబాటులో ఉంటు, వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన మా నాయకుడికి అండదండగా ఉంటామాని హామి ఇచ్చారు. ఈ సంధర్భంగా మాజీ కౌన్సిలర్ నరేష్ మాట్లాడుతూ నా గెలుపుకు కృషిచేసి ఇంతకాలం నాకు సలహాలు ఇస్తూ ,అభివృద్ధికి అండదండలుగా ఉన్న వార్డు ప్రజలకు ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. విరమణ పదవికి మాత్రమేనని ప్రజా సేవకు కాదని మికు నిత్యం ప్రజా సేవకుడిగా ఉంటానాని అన్నారు. ఈకార్యక్రమంలో వార్డు ప్రజలు,కాంగ్రెస్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.


# జె.సి.ఐ జూనియర్ ఛాంబర్స్ వారిచే సైబర్ నేరాలపై అవగాహన సదస్సు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్‌ఃవనస్థలిపురంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయంలోని ఫంక్షన్ హాల్‌లో జె.సి.ఐ జూనియర్ చాంబర్స్ ఇంటర్నేషనల్ వారు హైదరాబాద్ ఫోనిక్స్ అనే ఒక అద్భుతమైన కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. సైబర్ క్రైమ్ మీద అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రస్తుతం ప్రపంచపు అతి పెద్ద సమస్య సైబర్ క్రైమ్. అవి జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని, నేరాలు జరిగిన తర్వాత ఏం చేయాలి అనే అనేక అంశాల మీద చాలా వివరంగా తెలియజేశారు. నేరం జరిగిన తరువాత కంగారు పడకుండా సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి కాల్ చేసి వివరాలు తెలియజేయాలని సూచించారు. జె.సి.ఐ స్టూడెంట్‌కి సంబందించి ఎన్నో రకాల ఫ్రీ ట్రైనింగ్స్‌ని నిర్వహిస్తున్నారు. దీంట్లో సెల్ఫ్ డెవలప్‌మెంట్ డిసిప్లేన్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్గనైజింగ్ స్కిల్స్, మేనేజ్‌మెంట్ స్కిల్స్, బిజినెస్ స్కిల్స్, అంటు అనేక కార్యక్రమాలను జెసిఐ వారు ఆర్గనైజ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సిఐ శ్రీనివాస్, ఎస్.ఐ ఏడుకొండలు, జె.సి.ఐ ప్రసిడెంట్ సువిధ, నీరజ్, భాస్కర్, నందకిషోర్, భావన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. విధ్యార్ధులకు సంబందించి ఫ్రీ ట్రైనింగ్ ప్రోగ్రాం కావాల్సిన వారు 8686458899 ఫోన్ నెంబర్‌లో నందకిషోర్‌ను సంప్రదించాలని ఈ సందర్బంగా నిర్వాహకులు తెలిపారు.

# హైదరాబాద్‌లో ఘనంగా రామాయణ కల్పవృక్షం మహోత్సవం



బంజారాహిల్స్,మేజర్‌న్యూస్ : హైదరాబాద్లో మూడు రోజుల పాటు జరిగిన రామాయణ కల్పవృఎక్షం మహోత్సవం కళలు, సంస్కృఎతి, వారసత్వాన్ని ప్రతిబింబిస్తూ విశేష స్పందన అందుకుంది. ఈ వేడుకలో సంగీతం, నృఎత్యం, కథనం, చర్చలు, కళా ప్రదర్శనలు, వరా ప్ల ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. లోక్సభ సభ్యుడు తేజస్వీ సూర్య ఉత్సవాన్ని ప్రారంభించి, రామాయణం సమకాలీన ప్రాముఖ్యతను వివరించారు.ప్రసిద్ధ నాట్యకళాకారిణి డాక్టర్ ఆనంద శంకర్ జయంత్ రూపకల్పన చేసిన ఈ ఉత్సవంలో శంకరానంద కళాక్షేత్రం తక్కువేమి మనకు నృఎత్యనాటిక, విశాఖ హరి హరికథ ప్రదర్శన, కళాక్షేత్ర ఫౌండేషన్ శబరి మోక్షం నాట్యరూపకం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. యశోదీప్ దేవధర్ వాల్మీకి రామాయణ శ్లోకాలపై, డీకే హరి డీకే హేమ రామసేతువు శాస్త్రీయ విశ్లేషణపై, అమృఎతాంశు పాండే ఇక్ష్వాకుల రాజధర్మంపై కీలక ఉపన్యాసాలు అందించారు.కళాకారులు మధు మేరుగోజు చేరియల్ చిత్రలేఖన వరా ప్, అనుషా నంబూరి ఫాబ్రిక్ పెయింటింగ్ వరా ప్ నిర్వహించారు. జేఎన్ మణిపురి నృఎత్య అకాడమీ తొలిసారిగా హైదరాబాద్లో మణిపురి రాస్ ప్రదర్శన ఇచ్చింది. రంజని-గాయత్ర సంగీత ద్వయం రామ - రాగా సంగీత ప్రదర్శనతో ఉత్సవానికి సమతబుయతి ఘట్టాన్ని అందించారు. ఈ మహోత్సవాన్ని శంకరానంద కళాక్షేత్రం, నాట్యరంభ, బృఎహత్ కల్చర్ క్రియేటివ్స్, భారత ప్రభుత్వ సంస్కృఎతి మంత్రిత్వ శాఖ సహకారంతో నిర్వహించారు. రామాయణ కల్పవృఎక్షం మహోత్సవం భారతీయ కళా వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించే వైభవమైన వేదికగా నిలిచింది.

# 7న జరిగే లక్ష డప్పులు వేల గొంతుల సాంస్కృతిక ప్రదర్శన విజయవంతం చేయాలి

## తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ పిలువు



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఈనెల 7న హైదరాబాద్ మహానగరంలో జరుగనున్న లక్ష డప్పులు వేల గొంతులు సాంస్కృఎతిక ప్రదర్శనను విజయవంతం చేయాలని బీహెచ్ఈఎల్ తెలంగాణ షెడ్యూల్ క్యాస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేందర్ పిలువునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృఎష్ణ మాదిగ మూడు దశాబ్దాలుగా ఎస్సీ కులానికి చెందిన 59 ఉప కులాల అందరికీ సమాన న్యాయం జరగాలనే సంకల్పంతో అలుపెరుగని పోరాటం చేస్తున్నరని,ఇటీవల సుప్రీంకోర్టు సైతం సమానత్వం కోసం వర్గీకరణ చేసుకోవడం న్యాయ సమ్మతమే అని తీర్పు చెప్పడం హర్షనీయం అని అన్నారు. ఈ సందర్భంగా మాదిగ డప్పుల మహా ప్రదర్శనకు లక్షలాదిగా మాదిగ ఉద్యోగులు సామాన్యులు, యువకులు భారీ ఎత్తున తరలివచ్చి, మాదిగ ఐక్యతను మాదిగ డప్పు వాయిద్య సాంస్కృఎతిక ప్రదర్శనను విజయవంతం చేయాలనీ కోరారు. రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి మన మహా సాంస్కృఎతిక ప్రదర్శనను చూసి తక్షణమే వర్గీకరణ ప్రకటన ప్రకటించాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా బాయ్స్ టౌన్ హైస్కూల్ ప్లటీనం జూబ్లి ఉత్సవాలు




చార్మినార్, మేజర్ న్యూస్: హైదరాబాద్ పాతబస్తీలోని జహనూమాలో నున్న బాయ్స్ టౌన్ హైస్కూల్ ప్లాటినం జూబ్లి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో రెవరెండ్ బ్రదర్ సైని అలెక్స్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధులుగా రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవవ్ వర్మ, గౌరవ అతిధులుగా మహమ్మద్ షబ్బీర్ అహ్మద్, సయ్యద్ మునావర్ హుస్సున్ తోపాటు బాయ్స్ టౌన్ ఇన్స్టిట్యూషన్స్ డైరెక్టర్ రెవరెండ్ బ్రదర్. యేసు ప్రభారణ్ బాయ్స్ టౌన్ హై స్కూల్ ప్రిన్సిపల్ రెవరెండ్ బ్రదర్. షౌరెడ్డి , వైస్ ప్రిన్సిపాల్, రెవరెండ్ బ్రదర్. ఆంథోనీ రెవరెండ్ బ్రదర్. మోంట్‌ఫోర్ట్ సీబీఎస్ఇ ప్రిన్సిపల్ ఎడ్వర్డ్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎం.ఆర్.పి.ఎస్.వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగను సత్కరించిన వర్కల సత్యానారాయణ-శివకుమార్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఎం.ఆర్.పి.ఎస్. వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగకు పద్మశ్రీ అవార్డును ప్రకటించడంపట్ల ఐ.ఎన్.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షులు శివకుమార్, తెలంగాణ నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు వర్కల సత్యానారాయణలు మర్యాద పూర్వకంగా మందకృష్ణ మాదిగనుకల్సి శాలువాకపి ఘనంగా సత్కరించి, అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏస్సీ వర్గీకరణకోసం దశాబ్దాలపాటు మందకృష్ణ మాదిగ చేసిన పోరాటాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం పద్మశ్రీ అవార్డును మందకృష్ణ మాదిగకు ప్రకటించిదన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే ఏస్సీ వర్గీకరణను చేపట్టి,అట్టడుగులోనున్న ఏస్సీలకు తగిన న్యాయం చేయాలని వారు పేర్కొన్నారు.

# ముదిరాజులను బిసి-ఎ లో చేర్చాలి

సోమాజిగూడ/మేజర్ న్యూస్: సామాజికంగా వెనుకబడిన ముదిరాజుల అభివృఎద్ధి కోసం తమ సామాజిక వర్గం ను బి.సి - ఏ జాబితాలో చేర్చాలని ముదిరాజ్ చైతన్య వేదిక నాయకులు ఉప్పరి నారాయణ ముదిరాజ్ డిమాండ్ చేశారు . సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఎర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముదిరాజుల యొక్క ప్రధాన డిమాండ్లు అయినటు వంటి బి.సి.- డి నుంచి బి.సి . - ఏ లోకి రాకపోవడం వల్ల ప్రస్తుతం జరుగుతున్న ఆర్థిక నష్టాలను , సామాజిక వెనకబాటు తనం , రాజకీయ వెనకబాటు తనం గూర్చి చెప్తూ వాటి రూపుమాపాలనే ఉద్దేశ్యంతో యాత్ర చేస్తున్నామని దానికి యువ ముదిరాజుల తోడ్పాటు ఎంతో కీలకమన్నారు. బోయిని చంద్రశేఖర్ ముదిరాజ్ గారు మాట్లాడుతూ, పండగ సాయన్న జయంతి వర్ధంతి వేడుకలను అధికారికంగా నిర్వహించాలని వేదిక నుండీ కోరడం జరిగింది. చిన్న రాములు ముదిరాజ్ గారు మాట్లాడుతూ, కార్పొరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉంది కానీ కార్పొరేషన్ కి అరకొర నిధులు కేటాయించడం జాతిని అవమానించడమేనని కాబట్టి సర్కార్ జనాభా ఎక్కువగా ఉన్న మా జాతికి 2000 కోట్ల నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని వేదిక మీద నుండి కోరడం జరిగింది. డాక్టర్. వై. శివ ముదిరాజ్ మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్క పార్టీ కూడా ముదిరాజ్ సోదర, సోదరీమణులకు ఖచ్చితంగా అధిక సంఖ్యలో టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో కోట్ల పుష్పలత, లావణ్య, పండుగ రేణుక, కృఎష్ణ ముదిరాజ్, తాయప్ప, అశోక్ సంఘీభావం తెలుపుతూ వచ్చిన కుల పెద్దలు కుమార్, శ్రీనివాస్, లింగం, రాజేందర్, శ్రీహరి , నరసింహ, రాకేష్ శివ కుమార్, శివ,జగదీష్ , గణేష్, కృఎష్ణ, జగన్, రమేష్, మహేష్ ముదిరాజ్ గార్లకు వివిధ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఘనంగా వెల్ బేబీ షో కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌ః నాంపల్లిలోని ఏగ్జిబిషన్ గ్రౌండ్‌లో 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శనలో భాగంగా ఆదివారం ఏగ్జిబిషన్ సోసైటీ ,యశోద ఆసుపత్రిల సంయుక్త ఆధ్వర్యంలో వెల్‌బేబీ షో కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి సోసైటీ ఉపాధ్యక్షులు నిరంజన్ అధ్యక్షత వహించారు. అనంతరం విజేతగా నిలిచిన బేబీల తల్లిదండ్రులకు బహుమతులు ప్రధానం చేశారు.

# పాలాభిషేకం...



మండల పేన్షనర్ల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రధాని నరేంద్ర మోడీ గారికి కృఎత్షతా పూర్వకంగా పాలభిషేకం చేస్తున్న జిల్లా గ్రంధాలయ సంస్థ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పసువులేటి నాగేశ్వర రావు చిత్రంలో మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు గజవెళ్ళి సత్యం యదా వాసుదేవ్

**: ము షీ రా ద్ మేజర్ న్యూస్**



కాప్రా,మేజర్ న్యూస్..మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావును అదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి కుటుంబ సమేతంగా ఎర్రవెల్లి ఫాం హౌజ్ లో మర్యాదపూర్వకంగా కలిసి తమ కూతురు వివాహానికి హాజరు కావాలని శుభలేఖ అందజేసి అహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారి నీలంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్టానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే : డా. సత్యం శ్రీరంగం




కూకట్ పల్లి మేజర్ న్యూస్ : తెలంగాణను నిర్లక్ష్యం చేసిన కేంద్రం జనం చెవుల్లో 'కమలం' పూలు అని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఎద్దేవా చేశారు. కేంద్ర బడ్జెట్లో తెలంగాణ పట్ల వివక్ష స్పష్టంగా కనిపిస్తున్నదని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం అన్నారు. దేశవ్యాప్తంగా నిరుద్యోగం పెరుగుతున్న నేపథ్యంలో.. ఉద్యోగాల కల్పన విషయంలో బడ్జెట్లో ప్రతిపాదనలు ఏవీ కనిపించలేదు ఆరోపించారు. ఉపాధి కల్పన పరిశ్రమల ఏర్పాటు పై దృష్టి సారించలేదు అని అన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాల మాట ఇక మూలన పడ్డట్టే. దేశవ్యాప్తంగా రైతన్నలు కనీస మద్దతు ధర కోసం కొంతకాలంగా ఆందోళనలు చేస్తున్నప్పటికీ.. రైతులకు కనీస మద్దతు ధరపై ఊసే లేదు అని అన్నారు. అంతా కార్పోరేట్ల అనుకూల బడ్జెట్ మాత్రమే మరీ ముఖ్యంగా తెలంగాణకు ప్రత్యేకంగా ఎక్కడా బడ్జెట్ కేటాయింపులు లేవు అని అన్నారు. రాష్ట్రం నుంచి ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ.. తెలంగాణ అభివృద్ధిపై పైసా అదనంగా తీసుకురాకపోవడం దురదృష్టకరం అన్నారు. మెట్రో విస్తరణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం, స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీల ఏర్పాటు, మూసి రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ తదితర ప్రతిష్టాత్మక కార్యక్రమాలకు కేంద్రం తన బడ్జెట్లో కనీస సహాయాన్ని ప్రకటించకపోవడం దురదృష్టకరం అని అన్నారు. ప్రకటించిన 50,65,345 కోట్ల బడ్జెట్లో తెలంగాణ వాటా ఎంత? రాష్ట్ర బీజేపీ ఎంపీలు ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? ప్రజల్లో ఎలా తిరుగుతారు? తన ప్రభుత్వం కూలిపోకుండా కాపాడుకునేందుకు మిత్రులని మచ్చిక చేసుకునేందుకే బీహార్, ఏపీ లాంటి రాష్ట్రాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తున్నారు. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందినప్పుడే.. దేశం అభివృద్ధి చెందినట్లు అనేది మోడీ ప్రభుత్వం గుర్తు ఎరుగకపోవడం బాధాకరం. గత పదేళ్ల మోడీ సర్కార్ పని తీరును చూసినట్లైతే ఇది కార్మిక, కర్షక, ప్రజా జాతి వ్యతిరేక ప్రభుత్వమని స్పష్టమవుతోంది అని అన్నారు.

# స్ఫూర్తి నింపిన స్లేట్ స్కూల్ 'సంపూర్ణత'..!



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ : ది స్లేట్ స్కూల్ వార్షికోత్సవ సందడి రవీంద్రభారతలో జరిగింది. దిపింతి(అబిడ్స్),జయలక్ష్మి(కర్మన్ఘాట్), సునిత ,సింపుల్ దయమ,తెప్నీత్ వేడుకను నిర్వహించారు. బాలల సంపూర్ణ వికాసమే లక్ష్యంగా అన్నిరంగాల్లో అభివృద్ధిని 360 డిగ్రీల్లో మార్పును చూపే లక్ష్యంగా ది స్లేట్ స్కూల్లో విద్యాబోధన ఉంటుందనే అంశాన్ని బాలలు తమ సాంస్కృతిక ప్రదర్శనలతో వివరించారు. పేరెంట్స్కు కూడా తమ బాలలకు విద్యాబుద్ధులు నేర్పించే కొన్ని మెళకువలను తెలియజేయడం విశేషంగా చెప్పవచ్చు. స్లేట్ ది స్కూల్ డైరెక్టర్ వాసిరెడ్డి అమర్నాథ్ ముఖ్యఅతిథిగా హాజరై బాలలను అభినందించారు. బాలలను ,పేరెంట్స్కు శుభాకాంక్షలు తెలిపారు.

# హైదర్ నగర్ డివిజన్లో మౌలిక వసతుల కల్పనకు కృషి : కార్పొరేటర్ శ్రీనివాసరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోనీ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ చెరువులోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించుటకు చేపట్టే పనులను జిహెచ్ఎంసి ఏఈ రాజీవ్, వాకర్స్ తో కలిసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ ఆంబీర్ చెరువు వాకింగ్ ట్రాక్ సుందరీకరణ చెరువు లోకి ప్రగతి నగర్ డ్రైనేజీ నీరు వల్ల పేరుకుపోతున్న వ్యర్థాలను తొలగించుటకు జేసిబి రప్పించి తక్షణమే వ్యర్థాలను తొలగించమని సూచించారు. అదేవిధంగా చెరువు వలన దోమల నివారణ కొరకు డ్రోన్ ను తెప్పించి చెరువులో మందు చల్లించి, ఆయిల్ సీడ్ బాల్స్ ను చెరువులు లో వేయించారు. ప్రతి రెండు రోజులకు ఒకసారైనా ఫాగింగ్ జరిగేలా చూడాలని అధికారులకు సూచించారు. అలానే పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకొని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని తెలియచేశారు. ఏ చిన్న సమస్య అయిన నా దృష్టికి వచ్చిన తప్పకుండా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా డివిజన్లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో మల్లన్నస్వామి కళ్యాణం



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి శ్రీకృష్ణ యాదవ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గౌతంనగర్ డివిజన్ పరిధిలోని మల్లికార్జున నగర్ మల్లన్న స్వామి ఆలయం లో 'మల్లన్న స్వామి కళ్యాణం' భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. బోనాల సమర్పణ, గొలుసు తెంపుట తది తర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి,డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై, స్వామివారి కల్యాణంలో పాల్గొని ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు పెద్ద ఎత్తున అన్నదానం చేశారు

# తెలంగాణపై,సవతి తల్లి ప్రేమ చూపిన తెలుగు ఇంటి కోడలు : లోక్ దళ్



హైదరాబాద్ / మేజర్ న్యూస్ : ఏదీ లేని అసలు ఉనికే లేని బీజేపీ కీ తెలంగాణ ప్రజలు 8పార్లమెంట్ సభ్యులను ఇస్తే, నేడు తెలంగాణ రాష్ట్రానికి బడ్జెట్ లో మొండి చేయి చూపించిన కేంద్రాన్ని ఎండగట్టాలని భారత జాతీయ లోక్ దళ్ పార్టీ, జాతీయ కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు. వుల్లూరు వెంకట రాజేశ్వర్ రావు విమర్శించారు. ఆదివారం కేంద్రం బడ్జెట్ పై ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణాలో అసలు ఉనికే లేని బిజెపి కీ ప్రజలు 8మండి పార్లమెంట్ సభ్యులను ఇస్తే, ఇక్కడి అభివృద్ధి కీ ఒక్కదూ శ్రమించక పోగా తెలుగు ఇంటి కోడలు, కేంద్ర ఆర్థిక మంత్రి సైతం తెలంగాణ అభివృద్ధి కీ అడ్డుతగులు తూ, ఏఒక్క పథకానికీ సంబంధించి, తెలంగాణ రాష్ట్రానికి నిధులు విడుదల చేయకపోవడం మోడీ కక్ష సాధింపు చర్య గా ప్రజలకుమతాలు, కులాల మధ్యలో వై వశమ్యాలు పెంచుతూ, దేవుళ్ళపేరుతో, గుడుల పేరుతో మోడీ, చేస్తున్న మోసాలు ప్రజలకు అర్థం అవుతున్నాయని, కేంద్ర స్థాయిలో పేరుకున్న ఎస్సి,ఎస్టీ, బీసీ బ్యాక్ లాగ్ ఉద్యోగాలు బర్తె చేశాకేకేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలకు వెళ్లాలని లోక్ దళ్ డిమాండ్ చేసింది.

# సంక్షేమ సంఘ భవనం ప్రారంభోత్సవం

## కాలనీకి అంకితం చేసిన కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్

కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ : ఎల్బీనగర్ నియోజకవర్గం హస్తినాపురం డివిజన్ పరిధిలోని సాయి గణేష్ నగర్ కాలనీలో నిరంతర నిఘా కోసం త్వరలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తెలిపారు. సాయి గణేష్ నగర్ కాలనీలో నిర్మించిన కాలనీ సంక్షేమ సంఘం భవనాన్ని ఆదివారం కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలనీలో గతంలో కోటి యాభై లక్షలతో ట్రంక్ లైన్ , రెండు కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు .త్వరలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కాలనీలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి వస్తే పరిష్కరించనున్నట్లు కార్పొరేటర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చంద్రశేఖర్ రాజ్, ప్రధాన కార్యదర్శి నరసింహారాజ్, విజయ కర్ణాకర్ ,ఆసిఫ్ , గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేడు శ్రీ కర్మన్ ఘాట్ ధ్యానాంజనేయ స్వామి ఆలయంలో సామూహిక అక్షరాభ్యాసం

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :నేడు జరువుకునే వసంత (శ్రీ) పంచమి సందర్భంగా శ్రీ కర్మన్ ఘాట్ హనుమాన్ దేవస్థానములో వేంచేసి యున్న శ్రీ సరస్వతి అమ్మవారికి ఉ.4.30 ని.లకు ప్రత్యేక అభిషేకము, అలంకరణ అనతరము అర్చనలు, ఉ.8.00 గం.ల నుండి సామూహిక అక్షరాభ్యాసములు, అన్న ప్రాసనల కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ ఈవో ఎన్ లావణ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసములు నిర్వహించుకొనుటకు విచ్చేయు భక్తుల సౌకర్యాథము ఎలాంటి అసౌకర్యము కలుగకుండా టెంట్లు వేయడం, ప్రసాదములు, మంచినీరు వంటి ప్రత్యేక ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.





శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని అడ్డగుట్ట లో నూతనంగా ఏర్పాటు చేసిన ఐడియాల్ కిచెన్ రెస్టారెంట్ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తో కలిసి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ , నాయకులు పోతుల రాజేందర్ ,సుబ్బారావు, బాలు, కాశినాథ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక వృద్ధి మధ్య క్రిప్టో వృద్ధికి బడ్జెట్ 2025 ఆశావాదాన్ని రేకెత్తిస్తుంది

## : జియోట్టస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్



హైదరాబాద్, మేజర్న్యూస్ :యూనియన్ బడ్జెట్ 2025 వర్చువల్ డిజిటల్ అసెట్స్ను నేరుగా ప్రస్తావించకపోయినప్పటికీ, ఆర్థిక వృద్ధి, స్టార్ట్–అప్ల ప్రోత్సాహం, మరియు పన్ను ప్రయోజనాలపై దృష్టి పెట్టడం క్రిప్టో వంటి కొత్త పెట్టుబడి వర్గాలకు మద్దతు ఇస్తుంది. పన్ను ప్రయోజనాల వల్ల డిస్పోజబుల్ ఇన్కమ్ పెరగడం డిజిటల్ అసెట్స్లో పెట్టుబడిని ప్రోత్సహించి, మార్కెట్ నమ్మకాన్ని పెంచుతుంది.క్రిప్టో పన్నులపై మరింత సౌలభ్యమైన నియంత్రణ విధానాన్ని ఆశిస్తూ, పాలసీ మేకర్లతో నిరంతర పరస్పర చర్య చాలా కీలకం. డిజిటల్ ఫైనాన్స్ మరియు బ్లాక్చైన్లో భారత్ను నాయకుడిగా తీర్చిదిద్దడంలో మేము మా పాత్ర పోషించేందుకు ఉత్సాహంగా ఎదురుచూస్తున్నాం అని జియోట్టస్ సీఈవో విక్రమ్ సుబ్బురాజ్ అన్నారు.

సూర్య



# అరుణోదయ సంఘాల విలీన సభను జయప్రదం చేయండి



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో 2013లో రెండుగా చీలిపోయిన అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తిరిగి ఈనెల 5వ తేదీన సూర్యపేట జిల్లా కేంద్రంలో విలీనం కానున్న నేపథ్యంలో విలీన సభ తిరుమల గ్రాండ్‌లో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నట్లు దీనికి పెద్ద ఎత్తున కవులు, కళాకారులు, సాంస్కృతిక కార్యకర్తలు హాజరుకావాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంటా నాగయ్య కోరారు. ఆదివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అరుణోదయ విలీన సభ కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడుతూ ఈ దేశంలో భూస్వామ్య, పాశ్చాత్య సంస్కృతి విచ్చలవిడిగా విద్యార్థి, యువత, ప్రజలపై తీవ్రంగా దాడి చేస్తుందని ఈ నేపథ్యంలో రెండు అరుణోదయ సంస్థలు విలీనం కావడం సాంస్కృతిక ఉద్యమానికి తోడ్పాటు అందిస్తుందని అన్నారు. ప్రజల ఆట, పాటలను, సాంస్కృతిక కార్యక్రమాలను కార్పొరేట్ మీడియా కైవాసం చేసుకుని లాభార్జనే ధ్యేయంగా, మనుషుల మెదళ్ళ పై సాంస్కృతిక దాడి కొనసాగుతుందని దీనికి సామాన్యులు బలైపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో సామాజిక విలువలను పెంపొందించే ప్రజా సంస్కృతిని ప్రోత్సహిస్తూ అరుణోదయ సంస్థలు సాంస్కృతిక ఉద్యమాన్ని కొనసాగించాలని అన్నారు. సూర్యపేటలో జరిగే విలీన సభకు ప్రొఫెసర్ కాసిం సార్ హాజరుకానున్నారని దీనికి పట్టణంలోని విద్యార్థులు, యువకులు, మేధావులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీను, పాల్వాయి బుచ్చయ్య, వెంకన్న, నాగమల్లు, శ్రీధర్ పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి కూతురు వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను మాజీ మంత్రి గుంటకండ్ల. జగదీశ్వర్ రెడ్డి ఆశీర్వదించారు. బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్, బిఆర్ఎస్ నాయకులు కంచర్ల భూపాల్ రెడ్డి, బండా నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపీపిలు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు వివిధ పార్టీల నాయకులు, కురుమేడు మాజీ ఎంపీటీసీ కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, దేవరకొండ నియోజకవర్గానికి చెందిన వివిధ పార్టీల నాయకులు తదితరులు ఉన్నారు.

# నల్గొండకు బయలుదేరిన మాల్ స్వర్ణకార్ల సంఘం నాయకులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లా టౌన్‌లో జరిగిన జిల్లా స్వర్ణకార సంఘం ఎలక్షన్స్‌లో అధ్యక్షుడు వింజమూరు జగన్ చారి ఆధ్వర్యంలో మాల్ పట్టణ స్వర్ణకార సంఘ సభ్యులు పాల్గొన్నారు. రంగాచారి జగన్ చారి, భీష్మాచారి, గోవర్ధన్ చారి తదితరులు ఉన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన గుత్తా సుఖేందర్ రెడ్డి



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి దేవరకొండ నియోజకవర్గానికి చెందిన చింతపల్లి మండలం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతపల్లి, మాజీ జెడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి కూతురు సౌమ్యారెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఊరే లక్ష్మణ్ నాంపల్లి మాజీ ఎంపీపీ శ్వేతా రవీందర్ రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు. అదేవిధంగా శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి ఘనంగా సన్మానిం చారు. ఎమ్మెల్యే బాలు నాయక్, గుత్తా జితేందర్ రెడ్డి, కంకణాల వెంకటరెడ్డి, ఊరే లక్ష్మణ్, వివిధ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ మండల నాయకులు నిరంజన్ గౌడ్ ఉన్నారు.

## మిర్యాలగూడెం మున్సిపల్ ఫ్లోర్ లీడర్

# అర్జున్‌ని కలిసిన మండల నాయకులు





నూతనకల్, మేజర్‌న్యూస్ : వరంగల్‌లో జరుగుతున్న బీసీ గర్జన సభకు బయలుదేరి వెళుతున్న మిర్యాలగూడెం మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్జున్‌ని ఆదివారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బీసీ నాయకులు బంటు బద్రి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాలలతో శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిత్తలూరి నారాయణ, బొడ్డుపల్లి అంజయ్య, జటంగి గణేష్ యాదవ్, తండు శ్రీను, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, బంటు క్రాంతి కుమార్, పాల్వాయి నాగరాజు, జహంగీర్, దేవరకొండ సాయి, భాను, బొల్లెపల్లి సాయి, రమేష్, గణేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 4న ఎక్సైజ్ కార్యాలయంలో సీజ్‌చేసిన వాహనాల వేలం

హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః హుజూర్‌నగర్ ఎక్సైజ్‌స్టేషన్ పరిధిలో పలు కేసులలో సీజ్ చేయబడిన 35 వాహనాలకు ఈ నెల 4వ తేదీన పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో వాహనాల వేటం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ సిఐ నాగార్జునరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.వాహనాల వేలంలో పాల్గొనదలచిన వారు వేలం నిర్వహించే రోజు ఉదయం 9 గంటలకు ఎక్సైస్ కార్యాలయం నందు ముందస్తుగా ధరావత్ రుసుం చెల్లించి పాల్గొనాలని ఎక్సైజ్ సిఐ తెలిపారు.

# వంద కోట్లతో వాసవిక్లబ్ సేవా కార్యక్రమాలు

## - ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ పాండురంగయ్య



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః వాసవిక్లబ్ ఆధ్వర్యంలో ఈ సంవత్సరం రూ.70 నుండి రూ.100 కోట్ల విలువగల సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఇంటర్నేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్, మల్లిపుల్ దొంతు పాండురంగయ్య తెలిపారు.దివారం పట్టణంలోని టౌన్‌హాల్‌లో జరిగిన వాసవిక్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వాసవిక్లబ్ ఈ సంవత్సరం మానవత్వ విలువలు లక్ష్యంగా పనిచేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలోని 31 జిల్లాలో 2వేల ఉన్న వాసవిక్లబ్‌లో ఓబిటిఎస్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు.విక్టోరియా ఇమేజ్ బిల్డింగ్ యాక్టివిటీ కింద ఆరు కార్యక్రమాలు రెండు నెలల్లో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నా మన్నారు. ఈ సంవత్సర కాలంలో వాసవిక్లబ్ నిర్వహించనున్న కార్యక్రమాల వివరాలను ఆయన తెలియజేశారు.ప్రతి వాసవియన్ రోజుకు ఒక మొక్క చొప్పున వంద మొక్కలు నాటాలన్నారు. కవల పిల్లలతో సమావేశం ఏర్పాటు,గ్రామీణ ప్రాంత బాలికలకు ఉచితంగా వెయ్యి సైకిళ్ల పంపిణీ, విద్యార్థులకు లక్ష నోట్ పుస్తకాల పంపిణీ, వాసవిక్లబ్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 2100 అడుగుల పొడవైన జాతీయ జెండా, లక్షల బెలూన్లు ఎగురవేయనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మీ, జిల్లా కార్యదర్శి బిక్కుమళ్ల కృష్ణ, జిల్లా కోశాధికారి వెంపటి శబిరినాథ్, ఐఇసి బండారి వెంకన్న, రుద్రంగి రవి, శశి, తాళ్లపల్లి రాము, వీరవెల్లి సతీష్, గుడుగుంట్ల విద్యాసాగర్, కలకోట లక్ష్మయ్య, కందిబండ శ్రీనివాసరావు, గరిణె అరుణ కుమారి, వీరవెల్లి శ్రీలత, వాసవిక్లబ్ అధ్యక్షులు ఈగ శ్రీనివాస రావు,అయిత సుమంత్ పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా నూతన

# అధ్యక్ష కార్యదర్శులుగా చింతల శివ లావుడియా రాజు



భువనగిరి, మేజర్‌న్యూస్ : ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా మహాసభలు పోచంపల్లి మండల కేంద్రంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి ప్రాంగణంలో జనవరి 31 ఫిబ్రవరి 1 తేదీలలో జిల్లా ఐదవ మహాసభలు నిర్వహించడం జరిగింది. ఈ మహాసభలో నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా చింతల శివ లావుడియ రాజు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం లక్ష్యాలు కలిగి, చదువుతూ పోరాడు చదువుకో పోరాడు నినాదంతో ఈ దేశంలోని విద్యార్థుల సమస్యల కోసం నికరంగా పోరాడుతున్న సంఘముగా ఎస్ఎఫ్ఐ ఉన్నది, ఈ జిల్లా మహాసభలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆనందిస్తున్న విద్యా వ్యతిరేక విధానాల మీద చర్చించుకోవడం జరిగింది , భవిష్యత్తులో నిర్వహించే కార్యక్రమాలను రూపొందించుకోవడం జరిగింది, ఈ మహాసభలో భువనగిరి చౌటుప్పల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్లు విడుదల చేయాలని ఫంక్షన్ మాస్టర్లకు సొంత భవనాలు నిర్మించి గురుకులాలకు వాయిద్యం కాకుండా విద్యార్థులకు న్యాయమైన భోజనం అందించాలని వలిగొండ మండల పేరుతో బిబినగర్ మండలంలో కొనసాగుతున్న ఎస్సీ గురుకులం వలిగొండ మండలానికి కేటాయించాలని, విద్యారంగంలో విద్యా రంగానికి కేంద్ర బడ్జెట్లో 10 శాతం, రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని, ఆత్మకూరు తుర్కపల్లి మండలాలకు జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని, తీర్మానం చేయడం జరిగింది, 21 మంది తోటి నూతన జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది, జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా చింతల శివ లావుడియ రాజు, జిల్లా ఉపాధ్యక్షులుగా వేముల నాగరాజు, కుక్కుట్ల శివాని ఈర్ల రాహుల్, సహాయ కార్యదర్శిలు కాసులు నరేష్ ,తిగుళ్ల శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులుగా ధరావత్ జగన్, పుట్టల ఉదయ్ ఈర్ల కార్తీక్, బుగ్గ ఉదయ్, భవాని శంకర్, ప్రకాష్, పవన్, పూజిత, హిందూజా, నరేందర్, విద్యాసాగర్, నేహాల్, ఎన్నికైనారు.